అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
- చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు.

మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు.



అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.

ఐఏఎస్ శివశంకర్‌కు ఏపీలోనే పోస్టింగ్

- ఆదేశాలు జారీ చేసిన క్యాట్

అమరావతి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ భారీ ఊరట కలిగింది. ఆయన్ను ఏపీకి కేటాయించాలంటూ తాజాగా క్యాట్ ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు, శివశంకర్ ను నాలుగు వారాల్లోగా ఏపీ క్యాడర్‌కు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలంటూ డీవోపీటీని ఆదేశించింది. విభజన సమయంలో తనను తెలంగాణకు కేటాయించడం పట్ల ఐఏఎస్ అధికారి ఎల్.శివశంకర్ న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నాళ్ల కిందట ఐఏఎస్ అధికారి శివశంకర్ సీఎం చంద్రబాబును కలిశారు. తన సొంత రాష్ట్రం ఏపీ అని, కానీ పోస్టింగ్ సమయంలో తాత్కాలిక చిరునామా కింద హైదరాబాద్ అని పేర్కొన్నానని చంద్రబాబుకు వివరించారు. స్థానికతను పరిగణనలోకి తీసుకుని తనను ఏపీలో కొనసాగేలా చూడాలని కోరారు. శివశంకర్ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన చంద్రబాబు కేంద్రంతో మాట్లాడారు. ఈ క్రమంలోనే, శివశంకర్ ను ఏపీకి కేటాయించేలా చర్యలు తీసుకోవాలంటూ క్యాట్ తాజాగా డీవోపీటీకి ఆదేశాలు జారీ చేసింది.

బడ్జెట్‌లో నిరుద్యోగుల ప్రస్తావన ఏదీ

- నిరుద్యోగ భృతి హామీలను విస్మరించిన ప్రభుత్వం

- కాకినాడ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి

కాకినాడ, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ రేటు 17.5 శాతం వుండగా వారికి నిరుద్యోగ భృతి కోసం వార్షిక బడ్జెట్ లో కేటాయింపులు చేయక పోవడం అత్యంత దురదృష్టకరం అని,నిరుద్యోగులకు ఇది పూర్తిగా నిరాశ కల్పించిందని కాకినాడ పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనలో విడుదల చేశారు. ధరల స్థిరీకరణకు తగిన కేటాయింపులు లేక పోవడం ఆందోళన కరంగా వుందన్నారు. ఆర్ అండ్ బి నిధులు దారుణంగా తగ్గించడం విచిత్రంగా వుందన్నారు. ఏపి అప్పు రూ.9లక్షల 75వేల కోట్లు వుండగా రూ.3లక్షల22వేల కోట్ల బ్జడెట్ ప్రవేశపెట్టినప్పటికీ వార్షిక ఆదాయం మేరకు రూ.80వేల కోట్ల లోటు కనపడుతోందని రాష్ట్రానికి అప్పుల సామర్థ్యం లేకపోయినప్పటికీ అదనపు పన్నుల విధింపుతో మరిన్ని అప్పులు తెచ్చుకునే వెసులు బాటుకు భర్తీ చేసే తంతు మినహా వనరుల వృద్ధి అజెండా కనిపించలేదన్నారు. ప్రత్యేక హోదా తంతు లేక పోవడం, ప్రత్యేక ప్యాకేజీ ఆవిరి అయిపోవడం వలన ఏటా లక్ష కోట్ల అప్పు తప్ప గతి తప్పిన తంతుగా కూటమి బ్జడెట్ తీరు ఎన్నికల హామీల అజెండాకు చెందిన భవిష్యత్ ప్రయోజనాలు నెరవేర్చే దిశగా లేదన్నారు. రైతులకు గిట్టు బాటు ప్రయోజనాలు మృగ్యమయ్యాయన్నారు. కార్మిక శ్రామిక మహిళ ఉద్యోగ ప్రయోజనాలు కరువయ్యాయన్నారు. జనాభా ప్రాతిపదికగా చూస్తే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ నిధులు వేల కోట్ల వ్యత్యాసంలో అంతంత మాత్రంగానే వున్నాయన్నారు. నగర పట్టణీకరణ ప్రణాళికా వ్యయం కుదించుకు పోయిందన్నారు. నియోజక వర్గాలకు అభివృద్ధి నిధులు లేకపోవడం తీవ్రనిరాశ కలిగించిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కి రూ.359 కోట్లు విదల్చడం వలన ప్రయోజనాలు నెరవేరవన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై జి ఎస్ టి భారం తగ్గించకపోవడం వలన వ్యయ భారాలు పెరుగుతాయన్నారు. మద్యంపై జి ఎస్ టి లేక పోవడం వలన ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం కాకుండా చేయలేక పోయారన్నారు. బ్జడెట్ లో కాకినాడ జిల్లాకు లభించే ప్రయోజనాలు శూన్యం కాబడ్డాయన్నారు. అభివృద్ధి కోసం చకోర పక్షుల్లా ఎదురు చూడటం తప్ప గత్యంతరం లేని పరిస్థితుల్లో 2025-26 వార్షిక బ్జడెట్ ను అంకెలగారడీ గా మమ అనిపించారని రమణ రాజు ఆ ప్రకటన లో తెలిపారు.

పోసానికి 14 రోజుల రిమాండ్

- రాజంపేట సబ్‌జైలుకు తరలింపు

రైల్వే కోడూరు, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి 9.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. అందుకు నిరాకరించిన మెజిస్ట్రేట్ 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 12 వరకు పోసాని రిమాండ్‌లో ఉండనున్నారు. పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ కేసు నమోదైంది. ఓబులవారిపల్లి మండలం కొర్లకుంటకు చెందిన జనసేన నాయకుడు జోగినేని మణి ఫిబ్రవరి 24న పోసానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 26న పోసానిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదని పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్‌కు సమర్పించారు.

సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

- ఇతర హామీలకు ఎగనామం
- బడజ్టె తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ షర్మిల

విజయవాడ, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్దిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు.

రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా ద్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్ఞం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదు

- సూపర్ సిక్స్‌కు కేటాయింపులు ఏవీ
- బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉంది
- బడ్జెట్ కేటాయింపులపై బొత్స తదితరుల పెదవివిరుపు

అమరావతి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదని.. అంతా అరకొరకగానే నిధులు కేటాయించారని పై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వైసీపీ ఎమ్మెల్సీ ఘాటుగా స్పందించారు.సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందంటూ బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. 18-50 ఏళ్ల మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారని ..ఇందులో ఆ మాటే లేదన్నారు. అలాగే నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. 81 లక్షల మంది విద్యార్థులు ఉండగా... రూ.12 వేల కోట్లు కావాల్సి వస్తే కేవలం రూ.9400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అలాగే 52 లక్షల మంది రైతులకు రైతుభరోసా రూ.20 వేలు ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు కావాల్సి ఉండగా అరకొరగా కేటాయించా రన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అన్నారని.. కానీ ఆ ఊసే లేదని అన్నారు. గత ప్రభుత్వంలో 3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లే పెట్టారన్నారు. జబ్బలు చరచుకోవడం కాదని... ఆచరణలో చూపిస్తామన్నారని...చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే బ్జడెట్ కాదన్నారు. సామాన్య ప్రజలకు , నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని బొత్స సత్యనారాయణ విమర్శించారు. బడ్జెట్‌లో అంకెలే తప్ప అభివృద్ధి లేదని వైసీపీ ఎమ్మెల్సీ కుంబా రవిబాబు అన్నారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందని మరో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారని మండిపడ్డారు. రైతులు, మహిళలు,

ఉద్యోగులు, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మహాశక్తి పథకానికి నిధుల కేటాయింపుల ప్రస్తావన లేదని అన్నారు. నిరుద్యోగులను నిట్టనిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనంకు కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉచిత గ్యాస్ పథకాన్ని రూ. 90 లక్షలకే కుదించారన్నారు. ధరల స్థిరీకరణ నిధి 5 వేల కోట్లు కావాల్సి ఉండగా.. రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఏరు దాటాక తెప్ప తగలేశారంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ అన్నారు. ఉద్యోగులకు ఐఆర్, పీఆర్సీ గురించి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి మాటే లేదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు రూపాయి కూడా చెల్లించలేదని... వీటికి నిధులు కేటాయించలేదని అన్నారు. 79 వేల కోట్లు మాత్రమే జగన్ హయాంలో అప్పులు చేశారని చెప్పారని.. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.4. లక్షల కోట్లు అప్పులు చేస్తామని చెప్పారన్నారు. 3 న వీసీలను బెదిరించారించిన ఆధారాలు ఇస్తామని తెలిపారు. వీసీలను బెదిరించిన వ్యవహారంపై జ్యుడిషియరీ విచారణ జరపాలని కోరతామని చంద్రశేఖర్ వెల్లడించారు. బడ్జెట్‌లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ప్రయోజనం చేకూర్చేలా లేదని వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప మరోటి లేదన్నారు. ఏడాదిలోనే 1.19 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇస్తామన్నారని.. కానీ దానికి బ్జటెట్‌లో కేటాయింపులు లేవన్నారు. బ్జడెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బొమ్మి ఇజ్రాయిల్ విమర్శలు గుప్పించారు.

బడ్జెట్ కేటాయింపులు అద్భుతం

- అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట : మంత్రి అనగాని

అమరావతి, ఫిబ్రవరి28 (నినాదం న్యూస్) : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బ్జడెట్‌లో పొందుపరిచా రన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బ్జడెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి సబ్ ఎ÷-లాన్ ద్వారా బ్జడెట్‌లో పెద్ద పీట వేశారని... అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని మంత్రి అనగాని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ఆరోగ్యశాఖకు బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని.. మొత్తం బ్జడెట్‌లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారని చెప్పారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే.. వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బ్జడెట్‌లో కేటాయింపులు చేశారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

రిలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్. RELIGARE HOME LOANS Values that bind
రిజిస్టర్డ్ ఆఫీస్: 1407, 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్, 43, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019
కార్పొరేట్ ఆఫీస్: 8వ అంతస్తు, మాక్స్ హౌస్, బ్లాక్ ఎ, దాగ్ మార్గ్, ఓఖ్లా ఫేజ్ 3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020
CIN No: U74899DL1993PLC054259, వెబ్‌సైట్: www.religarehomeloans.com

ఇ- వేలం/అమ్మకపు నోటీసు

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద దాని అధీకృత అధికారి జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు, క్రింద పేర్కొన్న రుణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రుణ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని నిబంధనలు బి(6) & 9(1) ప్రకారం మెస్సర్స్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకపై "RHDFCL" అని పిలవబడును) కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించడానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది, SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (4)లోని నిబంధనల ప్రకారం మరియు దాని కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, సెక్యూర్డ్ క్రెడిటర్ తన అధీకృత అధికారి ద్వారా తనకు అప్పగించబడిన అధికారాల ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1) నిబంధనల ప్రకారం పట్టికలో పేర్కొన్న విధంగా తనఖా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.
ఆ తర్వాత కూడా రుణగ్రహీత పైన పేర్కొన్న రుణ మొత్తాన్ని బ్యాంకుకు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు యొక్క అధీకృత అధికారి షెడ్యూల్ చేయబడిన ఆస్తి/పత్రాలను "ఎక్కడ ఎలా ఉందో అలాగే", "అక్కడ ఏముందో అలాగే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన క్రింద పేర్కొన్న ఆస్తి/పత్రాల కోసం బిడ్‌ల కమ్ వేలాన్ని ఆహ్వానించే ప్రక్రియ ద్వారా ఉద్దేశించిన కొనుగోలుదారుల నుండి ఈ క్రింది నిబంధనలు మరియు షరతులపై విక్రయించాలని నిర్ణయించారు.

క్ర.సం.	రుణగ్రహీత(ల) పేరు & చిరునామా	నోటీస్ తేదీ మరియు స్వాధీనత తేదీ	ఆస్తి వివరణ	రిజర్వు ధర / బయానా
1	సాధు వెంకట శ్రీధర్ తండ్రి వెంకట సుబ్బా రావు మరియు వసుంధర ఎం భర్త రావు మల్లికార్జున మెజెటీ ఇరువురి నివాసం: డి.నెం. 1-4-74/3 ఎఫ్ అరవింద తండ్రి వీధి విద్యాధరపురం విజయవాడ అర్బన్ కామకోటినగర్ కృష్ణా విజయవాడ ఆంధ్ర ప్రదేశ్- 520012 మరియు: డి.నెం. 1-4-74/34, అరవిందరావు రోడ్ విద్యాధరపురం, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్- 520012. సెక్యూర్డ్ రుణం (రూ.లలో మొత్తం): 18.11.2022 నాటికి రూ.14,68,273.53/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై మూడు మరియు పైసలు యాభై మూడు మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & ఖర్చులు.	SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం 21.11.2022న జారీ చేయబడిన నోటీసు మరియు SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 (4) నిబంధన ప్రకారం 27.02.2024న అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మక/భౌతికముగా ఆస్తిని స్వాధీనము చేసుకున్నారు.	అంధ్ర ప్రదేశ్, కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, ఎస్ఎస్ఎస్ కాలనీ, డోర్ నెం. 3-19 సమీపాన సాయి ఎన్‌క్లేవ్ ఆర్.ఎస్.నెం. 89/1లో ఉన్న 21 చ.అ.ల పార్కింగ్ ఏరియా, 149 చ.అ.ల కామన్ ఏరియా, 746.60 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగిన 940 చ.గ.ల విస్తీర్ణము గల 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.306 యావదాస్తి. ఉత్తరం: స్టైయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కామన్ కారిడార్ & లిఫ్ట్, పడమర: ఖాళీ ప్రదేశం.	Rs. 22,20,534/- / Rs. 2,22,053/-

ఆస్తి తనిఖీ : 21.03.2025న ఉ.11.00 గం.ల రెండి మ. 02.00 గం.ల వరకు
బిడ్ దాఖలుకు ఆఖరి తేది : 24.03.2025న సా.5.00 గం.ల వరకు
ఇ-వేలం తేది : 25.03.2025న ఉ.11.00 గం.ల నుండి మ. 1 గం.ల మధ్య ప్రతి 5 నిమిషాల పొడిగింపుతో

అమ్మకానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులు: 1) పైన పేర్కొన్న ఆస్తి యొక్క పూర్తి వివరణ అధీకృత అధికారి వద్ద అందుబాటులో ఉంది. అధీకృత అధికారి వద్ద తేదీ మరియు సమయాన్ని నిర్ణయించిన తర్వాత ఆస్తులు/పత్రాలను తనిఖీ చేయవచ్చు. 2) ప్లాట్ నంబర్ 68 గుర్గావ్ హర